జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం, మే 4 2025 www.prajajyothinews.com పేజీలు :10

## టూరిజం పార్కులో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**- స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి**



**భూదాన్ పోచంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి)** పట్టణంలోని టూరిజం పార్క్ లో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి అన్నారు. ఈ నెల 15 నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ కాంటెస్టో రాంపును శనివారం రోజున స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ అందగత్తెల పోటీలో పాల్గొంటున్న 40 దేశాలకు చెందిన ప్రతినిధులు భూదాన్ పోచంపల్లికి విచేస్తుండటంతో త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే స్వాగత ఏర్పాట్లపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం స్టేట్ జిఎం ఉపేందర్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, చేనేత జోలి శాఖ జిల్లా సహాయ సంచాలకులు శ్రీనివాస్, ఎసిపి మధుసూదన్ రెడ్డి, ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు ఎమ్మార్ఐ వెంకట్రెడ్డి సిఐ రాములు ఎస్సై భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వం పథకాలనన్నింటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా

# చర్యలు తీసుకోవాలి

**పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలి**

**దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్**

**దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ "పై నిర్వహించిన సమీక్ష**

**నల్గొండ మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టె పథకాలనన్నింటిని సాధ్యమైనంత ఎక్కువగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరారు. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు జాగ్రత్తగా అధ్యయనం చేసిన తర్వాత సాధ్యమైనంత మేర ఎక్కువ ఫలితాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. శనివారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ "పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం 70% రాష్ట్ర ప్రభుత్వ 30% వాటా తో దర్తి ఆబా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎం ఎల్ ఏ తెలిపారు. ఈ పథకం కింద దేవరకొండ నియోజకవర్గం లోని 29 గిరిజన గ్రామాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు

### కలెక్టర్ తలుపు తట్టి లేపిన విద్యార్థి

# పదిలో పాస్



**-జీవితంలో స్థిరపడే వరకు అండగా ఉంటా**

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

సంస్థాన్ నారాయణపురం, మే 03, (ప్రజాజ్యోతి) చదువులో వెనుకబడిపోయి చదువు మానేసే దశలో ఉన్న విద్యార్థి ఇంటికి వెళ్లి తలుపు తట్టి లేపి చదివించిన భరత్ చంద్ర చారి పదవ తరగతిలో 73 శాతం మార్కులతో పాస్ అయ్యాడు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో చదువులో వెనుకబడిపోయిన, చదువు మానేసిన విద్యార్థుల ఇంటికి తెల్లవారుజామున ఇంటికి వెళ్లి "తలుపుతట్టే" నిద్ర లేపే కార్యక్రమాన్ని సంస్థాన్ నారాయణపురం మండలం సేరిగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారి ఇంటి నుంచి ప్రారంభించారు. కలెక్టర్ స్ఫూర్తితో ఈ కార్య్ర కమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అధికారులు చేపట్టారు. బీదరికంతో

## కంఠ మహేశ్వర స్వామి దీవెనలు అందరిపై ఉండాలి

**- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

**తుంగతుర్తి, మే 3, (ప్రజా జ్యోతి):** కంఠ మహేశ్వర స్వామి కృపతో ప్రజలు, గౌడ కులస్తులు ఆనందంగా ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని తూర్పుగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠ మహేశ్వరస్వామి





## ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పై ఎమ్మెల్యే స్పందించాలి:

## బోనస్ కొట్టేసేందుకు కొందరు దళారుల ఎత్తుగడ


- చిత్తు చేసిన పోలీసులు
- ఆంధ్ర నుండి వచ్చిన ఏడు ధాన్యం లారీల పట్టివేత
- దళారులను నమ్మి మోసపోవద్దు
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు



# నకిరేకల్ ఎమ్మెల్యే నూతన గృహప్రవేశం

**- పాల్గొన్న శాసనసభ,శాసన మండలి స్పీకర్ లు, ఎంపీ, ఎమ్మెల్యేలు**





**నకిరేకల్ మే 03 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతనంగా నిర్మించిన ఇంటిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున వేద పండితుల అర్చకత్వంలో గృహప్రవేశం, హోమం, సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ,శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, పలువురు రాజకీయ నేతలు, నాయకులు తదితరులు హాజరై ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంట నష్టం జరిగిన రైతులు ఆందోళన చెందవద్దు..

**- రావుల విద్యాసాగర్, హార్టికల్చర్ ఆఫీసర్ మునుగోడు నియోజకవర్గం...**



**నాంపల్లి, మే,03(ప్రజాజ్యోతి):** మండలంలోని మల్లపురాజుపల్లి, పసునూరు, తుంగపాటి గౌరారం, తిరుమలగిరి, వడ్డేపల్లి, ముష్టిపల్లి గ్రామ శివారుల్లో శుక్రవారం సాయంత్రం కురిసిన వాడగండ్ల వాన, భారీ వర్షం కారణంగా దొండకాయ తోటలు సుమారు 300 ఎకరాలు, నిమ్మ తోటలు 30 ఎకరాలు, మామిడి 10 ఎకరాలు, దోస 10 ఎకరాలు , మునగ 5 ఎకరాలు ఇతర కూరగాయలు సుమారు 10 ఎకరాలు మరియు వరి 20 ఎకరాల మేర నష్టం జరిగింది. శనివారం అట్టి తోటలను ప్రాథమిక అంచనా వేసి జిల్లా కార్యాలయం కు నివేదిక పంపారు. ఈ నష్ట పోయిన రైతులు తమ పాసుపుస్తకం, ఏ సర్వే నెంబర్ లో, ఏ పంట ఎంత నష్ట పోయారో వాటి వివరాలు ఏఈఓ ల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమంలో మునుగోడు నియోజక వర్గం హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యాసాగర్, తుంగపాటి గౌరారం క్లస్టర్ ఏఈఓ జగన్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆపదలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల సాయం



**భూదాన్ పోచంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి)** మండలంలోని ఇంద్రియాల గ్రామాని కి చెందిన గరిసె ఆశిష్ కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి హైదరా బాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. శనివారం రోజున ఇంద్రి యాల భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామశాఖ కార్యకర్తల సహకారంతో ఆశిష్ వైద్య ఖర్చుల నిమిత్తం 45,000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందచేశారు. అందించిన వారిలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ మాజీ ఎంపీటీసిలు మొగిలిపాక యాదగిరి ఎడునోజు రాజనారాయణ ఎర్ర వెంకటేష్ దిరావత్ వెంకటేష్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి యాదగిరి గరిసె జంగయ్య సుర్వి బాల్ రాజు చెవ్వగొని బాలకిషన్ దిరావత్ మహేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పిడుగు.. పసిగట్టు

**-పిడుగుపాటును గుర్తించే 'దామిని'**

**-అకాల వర్షాలు, పిడుగులతో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు**

**-జాగ్రత్తలు పాటిస్తే బయటపడే అవకాశం**



**నిడమనూరు,మే03(ప్రజాజ్యోతి):** ఈదురు గాలులు, ఉరుములు,మెరుపులతో కూడిన ఆకాల వర్షాలు ప్రజా జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతి వైపరీ త్యాలైన ఉరుములతో కూడిన వర్షాలతోపాటు పిడు గుపాటుతో ప్రాణ, ఆస్తినష్టం జరుగుతూనే ఉంది. ఏటా పిడుగుపాటుకు గురై అధిక సంఖ్యలో మూగజీవాలు, చాలామంది ప్రజలు ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. అయితే పిడుగు పాటుపై పరిశోధనలు చేసిన భారత వాతా వరణ శాఖ ముందే పసిగట్టేందుకు ఓ యాప్ ను ఆవిష్కరించింది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటరాలజీ (ఐఐటీఎం) 'దామిని' యాప్ ను రూపొందించింది.

**-యాప్ డౌన్లోడ్ ఇలా..**

ప్రతి పౌరుడు తన స్మార్ట్ ఫోన్లోని ప్లేస్టోర్ నుంచి దామిని యాప్ ను డౌన్లోడ్ చేసుకో వచ్చు. యాప్ ను తెరిచి పేరు, మొబైల్ నంబర్, అడ్రస్, పిన్ కోడ్ నమోదు చేయాలి. అనం తరం జీపీఎస్ లొకేషన్ కోసం యాప్ అడిగే అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. యాప్ను వినియోగించే సమయంలో మీ ప్రాంతంలో పిడుగుపడే అవకాశం ఉందో లేదో మూడు రంగుల్లో చూపిస్తుంది.

-ఎరుపు రంగు : మీరు ఉన్న ప్రాంతంలో మరో 7 నిమిషాల వ్యవధిలో పిడుగుపడే అవకాశం ఉం టే ఆ సర్కిల్ ఎరుపు రంగులోకి వస్తుంది.

-పసుపు రంగు : మీరు ఉన్న ప్రాంతంలో 10 నుంచి 15 నిమిషాల్లో పిడుగు పడేలా ఉంటే ఆ సర్కిల్ పసుపు రంగుగా మారుతుంది.

-నీలం రంగు : 18 నుంచి 25 నిమిషాలలోపు పిడుగు పడే అవకాశం ఉంటే ఆ సర్కిల్ నీలం రంగులో కనిపిస్తుంది.

**-జాగ్రత్తలు పాటించాలి..**

నల్లటి మబ్బులు ఆకాశం అంతటా విస్తరించి భారీ వర్షం కురుస్తున్నప్పుడు రైతులు పొలాల్లో తిరగకుండా ఏవైనా భవనాల్లోకి లేక తాము ఉన్న స్థానంలోనే మోకాళ్లపై కూర్చొని రెండు చెవులను చేతులతో మూసుకోవాలి.-బహిరంగ ప్రదేశాల్లో పిడుగుపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మొబైల్ సిగ్నల్స్ పిడు గుపడే అవకాశాన్ని ఎక్కువగా కల్పిస్తుంది. పంట పొలాల్లో వాడకూడదు.-విద్యుత్ స్తంభాలు, సెల్ఫోన్ టవర్లు, బోర్ పంప్ సెట్లకు దూరంగా ఉండాలి. బోరుమోటార్ల నుంచి వచ్చే నీటిని కూడా ఆ సమయం లో వినియోగించవద్దు.-పశువులను మేతకు బయటకు తీసుకెళ్లకుండా పాకలోనే ఉంచాలి.-పిడుగులు పొడవైన చెట్ల మీద పడే అవ కాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వర్షం కురిసినప్పుడు చెట్ల కింద ఉండొద్దు.

**-యాప్ ఉపయోగకరం.. నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య**

వాతావరణంలోని మార్పులను పసిగట్టి పిడుగుపడే అవకాశాన్ని తెలిపే దామిని యాప్ ప్రజలతోపాటు ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. యాప్ ను వినియోగించి పిడుగుపడే విషయాన్ని గుర్తించి ప్రాణాలు కాపాడుకోవచ్చు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన:పుట్ట శ్రీనివాస్



**చిట్యాల మే 03(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు పీహెచ్ సి పరిధిలో నీ గుండ్రాంపల్లి సబ్ సెంటర్ పరిధి గ్రామమైన ఏపూర్ లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినా నల్గొండ జిల్లా వైద్యాధికారి పుట్ట శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ ఉపకేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక,పేషెంట్లకు చికిత్స అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకుని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాల రికార్డులను పరిశీలించారు.సామ్/మామ్ పిల్లల స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని న్యూట్రిషన్ లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పౌష్టికా హారం తీసుకునేలా తల్లిదండ్రులకు పలు సూచనలు అవగాహనలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు, ఇన్ పేషెంట్ ఔట్ పేషంట్ ల రికార్డు, మెడిసిన్స్ స్టోర్ రూమ్ లని పరిశీలించారు. సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఏఎన్ఎంలు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలపై ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ఉండాలని తెలిపారు. రోజుకు ఆసుపత్రిలో ఎన్ని టెస్టులు చేస్తున్నారని ఎక్కువగా ఏ ఏ టెస్టుల కొరకు పేషెంట్లు వస్తున్నారని, డెలివరీ కేసుల సంఖ్యను పెంచాలని అత్యవసరమైతేనె జిల్లా ఆసుపత్రికి సిఫార్సు చేయాలని సూచించారు. డిఎంహెచ్ ఓ వెంట డా.ఉబ్బు నరసింహ, జిల్లా ఫార్మసీ సూపర్వైజర్ రాము, వ్యాక్సిన్ మేనేజర్ ఉదయ్, సి హెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, సూపర్వైజర్ లు శ్యామల, లక్ష్మి, ఏఎన్ఎంలు హేమలత, శ్రీలత, మల్లీశ్వరి, అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, ఆశాలు యాదమ్మ, తదితరులు ఉన్నారు.

## జైల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సుంతి ఆపరేషన్ క్యాంపు

**భువనగిరి,మే 3 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర లో గలఉర్దూ మీడియం,స్కూల్లో నేడు 4/05/2025 ఆదివారం నాడు ఉదయం,9 గంటల నుండి మధ్యాహ్నం,3 గంటల వరకు జలీల్ పురా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సున్తీ ఆపరేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి పత్రిక ప్రకటన ద్వారా తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భువనగిరి పట్టణంలో చిన్నపిల్లల కొరకు సున్తీ ఆపరేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క ఉచిత సున్తీ ఆపరేషన్ క్యాంప్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలను వారు కోరారు.ఈ కార్యక్రమం లో సుజావద్దీన్,ముస్తాక్ అహ్మద్ ఘఫ్ఫార్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ తలుపు తట్టి లేపిన విద్యార్థి పదిలో పాస్

**-జీవితంలో స్థిరపడే వరకు అండగా ఉంటా**

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**




**సంస్థాన్ నారాయణపురం, మే 03, (ప్రజాజ్యోతి)** చదువులో వెనుకబడిపోయి చదువు మానేసే దశలో ఉన్న విద్యార్థి ఇంటికి వెళ్లి తలుపు తట్టి లేపి చదివించిన భరత్ చంద్ర చారి పదవ తరగతిలో 73 శాతం మార్కులతో పాస్ అయ్యాడు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో చదువులో వెనుకబడిపోయిన, చదువు మానేసిన విద్యార్థుల ఇంటికి తెల్లవారుజామున ఇంటికి వెళ్లి "తలుపుతట్టే" నిద్ర లేపే కార్యక్రమాన్ని సంస్థాన్ నారాయణపురం మండలం సేరిగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారి ఇంటి నుంచి ప్రారంభించారు. కలెక్టర్ స్ఫూర్తితో ఈ కార్య్ర కమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అధికారులు చేపట్టారు. బీదరికంతో జీవనం సాగిస్తున్న భరత్ చంద్ర చారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కలెక్టర్ హనుమ త ఓరావు వారికి నిత్యవసర సరుకులతో పాటు నెలకు 5000 ఇంటి ఖర్చుల కోసం చెల్లించి వెన్నంటి నిలిచారు. భరత్ చంద్ర చారి నీ బాగా చదువుకో వాలని నీకు పూర్తిగా అండగా ఉంటానని అభయహస్తం అందించారు. దీంతో కష్టపడి చదివిన భరత్ చంద్ర చారి పదవ తరగతిలో 73 శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. కలెక్టర్ హనుమంతరావు మాటను నిలబెట్టిన భరత్ చంద్ర చారి ఇంటికి శనివారం స్వయంగా వెళ్లి



విద్యార్థి భరత్ చంద్ర ను, కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. స్వీట్ తినిపించారు. భవిష్యత్తు చదువుకు కావలసిన సహకారంతో పాటు జీవితంలో స్థిరపడే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చా రు. భరత్ చంద్ర తల్లి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ధైర్యంతో తన కుమాంుడు 10వ తరగతిలో పాస్ అయ్యాడన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎస్సై జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలకై ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు**



**భూదాన్ పోచంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి)** అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు వైద్య సేవలకై ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని వెంకటరమణ కాలనీకి చెందిన సీత యాదగిరి, పొట్టబతిని ధనుంజయ అనారోగ్యంతో బాధపడు తున్నవారికి వైద్య సదుపాయం కొరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సీత యాదగిరికి రెండు లక్షల రూపాయలు పొట్టబతిని ధనుంజయ రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని తడక వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమారు చేతుల మీద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ ప్రధానకార్యదర్శి గునిగంటి వెంకటేశం కుక్క కుమార్ రుద్ర చందు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి దీవెనలు అందరిపై ఉండాలి

**- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**





**తుంగతుర్తి, మే 3, (ప్రజా జ్యోతి):** కంఠ మహేశ్వర స్వామి కృపతో ప్రజలు, గౌడ కులస్తులు ఆనందంగా ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని తూర్పుగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠ మహేశ్వరస్వామి సురమాంబ కల్యాణోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉండి పెద్దఎత్తున తమ ఇష్ట దైవం కల్యాణం నిర్వహిoచుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, నల్లు రామచంద్ర రెడ్డి, దాసరి శీను, కలకోట్ల మల్లేష్,సంకినేని రమేష్,గౌడ సంఘం సొసైటీ సర్పంచ్ గుండగాని కొమురెల్లి గౌడ్, పెద్ద గౌడ్ గుండగాని రాములు, గౌడ సంఘం సభ్యులు గుండగాని మహేందర్, గుండగాని సుధాకర్, గుండ్ల వెంకన్న, మల్లయ్య, రమేష్, అమరేందర్, గునిగంటి వెంకన్న, విక్రమ్, గుండగాని మల్లయ్య, గుండగాని ఎల్లయ్య, గుండ్ల ఉమేష్, గుండగాని మిన్నయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో రాణించాలి అంటే జర్నలిస్టుననే అంకితభావం ఉండాలి

**మచ్చ రమేష్ సీనియర్ జర్నలిస్టు ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**



**భువనగిరి,మే 3 (ప్రజాజ్యోతి)** ఈ సమాజంలో జర్నలిస్టు గా ఉన్నవాడికి విమర్శలే బలం.అసలు విమర్శలు లేవు అంటే.జర్నలిస్టులు వారి కలాన్ని పదునుగా వాడాల్సిన అవసరం ఇంకా ఉందని గ్రహించాలి.ఎవరో ఏదో అంటారని, జరుగుతున్న అక్రమాలను రాయడానికి భయపడితే,జర్నలిస్ట్ గా రాణించడం చాలా కష్టం. రాయడం అంటే ఏ అంశమైనా జర్నలిస్ట్ పరిశోధించి, పరిశీలించి పక్కా ఆధారాలతో వార్త/వార్తా కధనాలు రాయాలి.అలా కాకుండా మనిషిలో భయం ఉన్నప్పుడు, మనసులో జర్నలిస్టు అన్న ఆలోచనను తీసేయడం ఈ సమాజానికి గౌరవం ఇవ్వడమే..!అలా కాకుండా,ఈ జర్నలిజంలో ఉంటే సమాజంలో గౌరవ, మర్యాదలు ఉంటాయని, హుందాగా బ్రతికేయవచ్చు అనుకుంటే అది చాలా పొరపాటు.ఈ సమాజానికి రక్షణగా ఉండాల్సిన మీడియారంగంలో ఉండి, కంచె పంటపొలాన్ని మేసివేసినట్లుగా ఉంటుంది. నీతి-నిజాయితీ లతో జర్నలిజం వృత్తిలా కాకుండా,సామాజిక బాధ్యతతో మంచి జర్నలిస్ట్ గా ఎదగాలని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని సీనియర్ జర్నలిస్ట్ రమేష్ అన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్

**- పలువురికి నోటీసులు అందజేస్తున్న మొరిగాడి రమేష్**



**ఆలేరు, మే 3(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ పిలుపునిచ్చారు. ఈనెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను ఉద్దేశించి ఆయన పిలుపునిచ్చారు. శనివారం ఆలయ పట్టణంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, ఎస్వి కిరాణం అండ్ జనరల్ స్టోర్ సముద్రల శ్రీనివాస్, శ్రీ సాయిరాం ఎలక్ట్రికల్స్ రాములు, గ్రామీణ అమాలి సారాజుపేట ఏఈఓ నాగార్జున, గొలనకొండ రజితలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా మొరిగాడి రమేష్ మాట్లాడుతూ మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం శతాబ్దాల పోరాటంతో సంపాదించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ గత ఐదేళ్లుగా కార్మికులు చేస్తున్న పోరాటాల వల్ల వాటి అమలు ఆలస్యమైందని, కానీ ఇప్పుడు వాటిని అమలుచేసి కార్మిక హక్కులను హరించాలనే కుట్ర జరుగుతోందని తెలిపారు. సామాజిక సంక్షేమ ఖర్చులకు కోతలు, సామాన్యులపై భారం పెడుతూ, కార్పొరేట్, పెట్టుబడిదారులకు భారీగా మేలు చేసే విధానాలు అమలవుతున్నాయని విమర్శించారు. ఉపాధి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ వంటి ప్రధాన సమస్యలను పట్టించుకోకుండా వాటిని మరింత ముదిరే విధంగా ఆర్థిక విధానాలను అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మిక హక్కులను, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకోవడం కోసం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు కలిసి మే 20న సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా (%ూఖవీ%) సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, %ూఖవీ% గ్రామీణ బంద్‌కు కూడా పిలుపునిచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మే విరువైన జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శివర్గం పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వడ్డేమాన్ బాలరాజు, అంగన్వాడీ హాయ రుద్రవీణ, సరిత (ఆలేరు బజార్ అమాలి), అంగిరేకుల సత్యం, నరసింహులు, శిరబోయిన రామనర్సయ్య, మహేందర్, గౌరవకొండ ఆంజనేయులు, బైరపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్, మే 3 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ మోతే మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోతే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని తెలిపారు. కోట్ల రూపాయలతో నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకులకు సాముహిక స్థానం కల్పిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శ్రీనివాస్, బచ్చు అశోక్, జనార్దన్ రెడ్డి, పబ్బతి నరేష్ వర్మ, పెంద్రాతీ కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీం, మైనార్టీ డివిజన్ అధ్యక్షులు బాజాన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి మండల్ సెకండ్ ర్యాంకర్ చింతల హాసిని కి అంబేద్కర్ యూత్ సత్కారం

**రాజాపేట, మే 3(ప్రజా జ్యోతి)** రాజపేట మండల స్థాయిలో ఎస్ఎస్సి 2024 – 25 సంవత్సరంలో రెండవ ర్యాంకు దక్కించుకున్న రాజపేట వాసి చింతల హాసిని కి శనివారం రాజపేట అంబేద్కర్ యూత్ ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందిం చారు. పేద కుటుంబానికి చెందిన చింతల శ్వేత సత్యనారాయణ కుమార్తె అయిన హాసిని అత్యుత్తమ ర్యాంకు పొందడం సంతోషకరమైన విషయం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సంఘం 548 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. లక్ష్యసాధనలో ముందుకెళ్లాలని కోరుకుంటూ విద్యలో రాణించిన వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్, ఉపాధ్యక్షులు చింతల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి కూతురు వినయ్, కోశాధికారి గొల్లపల్లి రాజు,



కార్యదర్శి దేవి ప్రశాంత్, మాజీ అధ్యక్షులు చింతల దేవదాసు, ఎర్రగోకుల హనుమంతు, గొల్లపల్లి శ్రీనివాస్, శ్రీరాముల ప్రశాంత్, చింతల మధు, చింతల గణేష్, మ్యాదరి శ్రీకాంత్, లవన్ తదితరులు సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంచి నాయకత్వంతోనే వయోవృద్ధులకు ప్రయోజనం.



**రాజాపేట, మే 3 (ప్రజా జ్యోతి)** వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను, ప్రయోజనాలను అందించి, వయోజనులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపేలా చూడాలన్నదే టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) ఆశయమని జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, అధ్యక్షులు బల్ల దామోదర్ లు అన్నారు. శనివారం రాజపేట పుట్టగూడెం, కొండ్రెడ్డి చెరువు, నరసాపురం గ్రామాల వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బల్ల దామోదర్, రాపోలు రామచంద్ర రెడ్డిలు మాట్లాడుతూ త్వరలో టాస్కా గ్రామ కమిటీలను వేస్తామని, సేవే లక్ష్యంగా నిస్వార్థంగా పనిచేసే వారికి కమిటీలో ప్రాధాన్యం ఉంటుందన్నారు. పుట్టగూడ (తండ ) గ్రామ పంచాయతీ ఆవరణలో తల్లిదండ్రుల వయో వృద్ధుల సంరక్షణ చట్టం, నియమావలి, అవగాహనా కార్యక్రమం ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ మాడోతూ రాములు, తాజా మాజీ ఉపసర్పంచ్ భూక్య మన్ చ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. నర్సాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమం లో, తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి, సభ్యులు బొంగోని కరుణాకర్, చిదు రుప్పల సుధాకర్ రెడ్డి, యెమ్మ శ్రీను,తుమ్మ భరత్ తదితరులు పాల్గొన్నారు.టాస్క నుండి, జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్ర రెడ్డి, బల్ల దామోదర్ పాల్గొన్నారు. కొనిరెడ్డిచెర్వు గ్రామ%శీ% లో జరిగిన కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ చెరుకు విజయ కనకయ్య, తాజా మాజీ ఉప సర్పంచ్ పండుగ పెద్దులు, గ్రామ పెద్ద లు, కర్రె కృష్ణ, గాదె శివ్వయ్య, యువకులు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు.

# ధరణీ పెండింగ్ సమస్యలన్నీ భూభారతి లో పరిష్కారం

### భూభారతి రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**గరిడేపల్లి,మే 03(ప్రజా జ్యోతి):** ధరణీ పెండింగ్ సమస్యలన్నీ భూభారతి లో పరిష్కరించుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.శనివారం గరిడేపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సదస్సులపై సమీక్ష సమావేశానికి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు కోసం జిల్లాలో గరిడేపల్లి మండలాన్ని ఫైలట్ ప్రాజెక్ట్ కింద తీసుకొని రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.షెడ్యూల్ ప్రకారం రెవిన్యూ గ్రామ పరిధిలోని గ్రామాల రైతులు భూమి ఇతర సమస్యలపై పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని ూచించారు.పట్టా,ఇనాం,లావుని,పోడు,సీలింగ్,భూధాన్, బాగా పంపకాలు,వారసత్వం, సాదా బైనామా కొనుగోలు, బహుమతి,దానం,ఓఆర్సి, అసైన్మెంట్,కోర్టు ఉత్తరాలు తదితర సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తు



చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,డిఏఓ రాజేందర్, తహశీల్దార్ బండ కవిత, డిప్యూటీ తహశీల్దార్ స్రవంతి, తబ్రేజ్,ఆం ౯ఐలు ప్రవీణ్, రాంబాబు,జాన్ ఖాన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### - ఎస్సార్ ప్రైమ్ స్కూల్ పిఆర్ఓ జానకి రాములు

**పెన్ పహాడ్, మే 3( ప్రజా జ్యోతి):** విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఎస్సార్ ప్రైమ్ స్కూల్ పిఆర్ఓ మామిడి జానకి రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యార్థులకు చదువు పట్ల కౌన్సెలింగ్ నిర్వహిస్తూ వారు ఈ సందర్భంగా మాట్లాడారు. గత 50 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో అన్ని ముఖ్య ప్రాంతాలలో 180 బ్రాంచీలను విజయవంతంగా ఎస్సార్ ప్రైమ్ స్కూల్ నిర్వహిస్తుందని. ఇప్పుడు నూతనంగా సూర్యాపేట ప్రాంతానికి అతి సమీపంలో దురాజ్ పల్లి పాత కలెక్టరేట్ బిల్డింగులు ఎస్సార్ ప్రైమ్ స్కూల్ నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతన ఏర్పాటు చేసిన ఎస్సార్ ప్రైమ్ యజమాన్యం వరదా రెడ్డి, జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తూ, విద్యార్థులను ఉన్నతమైన స్థానాలను తీర్చిదిద్దడం కోసం ఎస్సార్ ప్రైమ్ యజమాని ఎప్పుడు ముందుంటుందని. కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోగలరని వారి సందర్భంగా తెలిపారు. పూర్తి వివరాల కొరకు ఎస్సార్ ప్రైమ్ స్కూల్ పిఆర్ఓ మామిడి జానకి రాములు 8500920882 కు సంప్రదించాలని వారు తెలిపారు.




# ఘనంగా కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**మోతె మే 3( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.. ముందుగా ఊరూరా కార్యకర్తలు బైక్ ర్యాలీతో నామవరం స్టేజి దగ్గరకు వచ్చి అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీతో మండల కేంద్రానికి చేరుకొని రాజీవ్,ఇం దిరాగాంధీ విగ్రహాలకు పులా మాల వేసి ఆశీర్వాదం తీసుకొని కేకు కటింగ్ కార్యక్రమం చేశారు..అనంతరం పండ్లు పంపిణీ చేసుకొని మండల వ్యాప్తంగా సుమారుగా 3000వేల మంది పాల్గొన్న కార్యకర్తలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షుల్లు తదితరులు పాల్గొన్నారు...

# బూరుగు లక్ష్మమ్మ పార్థికదేహానికి నివాళు లర్పించిన పత్రిక మిత్రులు నాయకులు



**రామన్నపేట మే 3 (ప్రజా జ్యోతి)** రామన్నపేట మండలంలోని నవతెలంగాణ విలేకర్ బూరుగు వెంకటేష్ తల్లి బూరుగు లక్ష్మమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న పత్రిక మిత్రులు నాయకులు పట్టణ కేంద్రంలోని ల ఇంటికి వెళ్లి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరమార్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో పత్రిక మిత్రులు కనతాల శశిధర్ రెడ్డి, ఎండి తకియొద్దీన్, లవణ ఉపేందర్, కుకడాల మహేందర్ రెడ్డి, మాంద్ర సత్యం ,బొడ్డు పరశురాం, నాయకులు ఆకవరపు మధుబాబు, వనం బిక్షం, వీరమల్ల వెంకటయ్య, పాండురంగాచారి, నందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో పాడి గేద మృతి



**అడ్డగూడూర్ మే 03 (ప్రజా జ్యోతి )** అడ్డగూడూర్ మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి చెందింన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు చిన్నబోయిన ప్రహలాద తెలిపిన వివరాల ప్రకారం రోజు వారీగా శనివారం ఉదయం పాడి గేదె మేతకు వెళ్లి మేసుకుంటూ నిన్న రాత్రి వచ్చిన ఈదురు గాలులకు పొలంలో సర్వీస్ వైరు తెగిపడడంతో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగకి తలిగి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. గేదె విలువ సుమారుగా 80,000/– రూపాయలు విలువ ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకొని నష్ట పరిహారం ఇవ్వాలని బాధిత రైతు కుటుంబ సభ్యులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# "పది" ఫలితాలలో సత్తా చాటిన సింగరెడ్డిపాలెం వాసి

## 583 మార్కులు సాధించిన చాణిక్య కుశలవ్



**పెన్ పహాడ్, మే 3(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సింగరెడ్డి పాలెం గ్రామం జానారెడ్డి నగర్ ఆవాసం పరిధిలోని భూక్య నగేష్- నందిని ల కుమారుడు భూక్య చాణిక్య కుశలవ్ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 583 మార్కులు స్టేట్ మార్కులు సాధించి ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శం నిలిచారు. ఈ సందర్భంగా చాణిక్య కుశలవ్ మాట్లాడుతూ నా విద్యాభ్యాసం మొత్తం 9వ తరగతి వరకు కోరుకొండ సైనిక్ స్కూల్లో చదివి క్రమశిక్షణ అలవర్చుకున్నానని. సూర్యాపేట పట్టణంలోని జయ స్కూల్లో పదవ తరగతి చదివానని . మా తల్లిదండ్రులు ఇద్దరు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ నన్ను దిశా మార్గం చేస్తూ ప్రోత్సహించారని, దీనికి తోడు మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతగానో ఉపయోగపడ్డాయని. భవిష్యత్తులో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ సేవలందించాలనిదే నా లక్ష్యం అని వారు అన్నారు.

# విలేజ్ హెల్త్ శ్యాని టేషన్ న్యూట్రిషన్ డే.



**మునగాల మే 03 (ప్రజా జ్యోతి):-**సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని విజయరామపురం అంగన్వాడి సెంటర్ లో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొని మాట్లాడుతూ పిల్లల బరువు ఎదుగుదల పర్యవేక్షణ గురించి జీరో నుంచి ఐదు సంవత్సరాల పిల్లల కు గర్భిణి బాలింత లకు పోషకాహారం పరిసరాల పరిశుభ్రత ఇమ్యూ నై జేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సూపర్వైజర్ కె. పారిజాత,సూపర్వైజర్ శ్రీలత,గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి,హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, ఐఎన్ఎంలు నాగమణి, నరసమ్మ,ఆశ నాగమణి, అంగన్వాడి టీచర్ పద్మ ,ఆయా పిచ్చమ్మ , గర్భిణి స్త్రీలు, బాలింతలు ,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర మంత్రివర్గ నిర్ణయం హర్షనీయం.



**మునగాల మే 03 (ప్రజా జ్యోతి):-** దేశవ్యాప్త కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు.మునగాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశ జనాభాలో శాతం పైగా ఉన్న ఓబీసీలను గుర్తించి కుల గణన చేస్తామని ప్రకటించడం ఉద్యమ నాయకుల విజయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గత 40 సంవత్సరాలుగా ఓబీసీల కోసం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో ఉద్యమించి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయారని అన్నారు ఓబీసీల చిరకాల ఆకాంక్షను నెరవేర్చబోతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధత కల్పించాలని అన్నారు

# ప్రభుత్వం పథకాలనన్నింటిని లబ్ధిదారులు సద్వినియోగం

## చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలి**

**దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్**

**దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ "పై నిర్వహించిన సమీక్ష**





**నల్గొండ మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టె పథకాలనన్నింటిని సాధ్యమైనంత ఎక్కువగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరారు. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు జాగ్రత్తగా అధ్యయనం చేసిన తర్వాత సాధ్యమైనంత మేర ఎక్కువ ఫలితాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. శనివారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ "పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం 70% రాష్ట్ర ప్రభుత్వ 30% వాటా తో దర్తి ఆబా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎం ఎల్ ఏ తెలిపారు. ఈ పథకం కింద దేవరకొండ నియోజకవర్గం లోని 29 గిరిజన గ్రామాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తాగునీటి పథకంలో భాగంగా స్థానిక తండాలలో సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలన్నింటినీ గుర్తించి వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తండా గ్రామపంచాయతీలలో పనులన్నింటిని చేపట్టాలని, అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలకై ప్రతిపాదనలు సమర్పించాలని, వాటికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్య ఆరోగ్య సదుపాయాలను చెంచుతాండాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాలంటీర్ల నియామకంలో స్థానికులకే అవకాశం కల్పించాలని, పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణంలో భాగంగా ఒక తాండ నుండి మరో తాండకి రోడ్డు సౌకర్యాలు కల్పించేలా చూడాలని, రెడ్కో ద్వారా గుర్తించిన 29 గ్రామాలలో సర్వే నిర్వహించి సోలార్ ద్వారా వ్యవసాయ బోర్లు, వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మత్స్య శాఖ ద్వారా గిరిజనులు చేపల ఉత్పత్తులు అమ్ముకునేందుకుగాను మొబైల్ వ్యాన్లతో పాటు ,గిరిజన సొసైటీల సహకారంతో చేపలు పట్టే ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఉన్న డిమాండ్లను తెలుసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పనులకు సంబంధించి అంచనాలను కచ్చితంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పై చర్చ సందర్భంగా అర్హులకు ఇండ్లు రావాలని, అనర్హులు జాబితాలో ఉండకూడదని, ఈ విషయంలో అధికారులు పూర్తి కచ్చితంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో దర్తి ఆబ ఆవాస్ యోజన పథకానికిగాను 29 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, 50% గిరిజన జనాభా ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామాలలో సివిల్ పనులపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందని, పనులు శాశ్వతంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతిపాదనలు పంపేటప్పుడు అధికారులు పూర్తి జాగ్రత్తగా అన్నింటిని తెలుసుకోని ప్రతిపాదనలు సమర్పించాలని, ఈ నెల 13 లోగా ప్రతిపాదిత పనులన్నింటికీ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, అంగన్వాడి, పంచాయతీరాజ్, వైద్యం, విద్య , గ్రామీణాభివృద్ధి, మత్స్య రెడ్ కో ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటి సంపులకు ప్రతిపాదించాలని, మత్స్యశాఖ ద్వారా కమ్యూనిటీ ఫిషింగ్ కు, అదే విధంగా మొబైల్ ఫిష్ యూనిట్లు ప్రతిపాదించాలన్నారు. రెడ్ కో తరఫున సోలార్ పవర్ తోవీధి దీపాల ఏర్పాటు, వ్యవసాయబావుల కు కనెక్షన్ కు 29 గ్రామాలలో సర్వే చేసి ఎక్కడ అవసరముందో రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ భవనాల కు ప్రతిపాదనలు పంపించాలని ,ముందుగా అద్దె భవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతిపాదనలు సమర్పించేటప్పుడు పంచాయతీరాజ్ తదితర పనులన్నీ పూర్తి జాగ్రత్తగా ఉండాలని ,దీర్ఘ కాలం పనులు ఉపయోగపడేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వాలంటీర్ల నియామకంతో పాటు, సబ్ సెంటర్లలో కావాల్సిన సౌకర్యాల కల్పన కింద ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా జి సి డి సి తరహాలో గిరిజనులు తయారుచేసిన ఉత్పత్తుల అమ్మకాల అవుట్ లెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాక వసతిగృహాలు, టెలికం గ్రామపంచాయతీ భవనాలు లేని కొత్త జీపీలలో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదించాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ దర్తి ఆబా యోజన పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇన్చార్జి పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్ర రెడ్డి ,ఎంపీడీవో డేనియల్, జిల్లా మత్స్యశాఖ అధికారి సూచరిత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తెలంగాణ బార్ కౌన్సిలర్ న్యాయవాది గా ఇటుకాల చిరంజీవి

**అడ్డగూడూర్ మే 03 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండలం కోడంపేట గ్రామానికి చెందిన ఇటికాల చిరంజీవి హైకోర్టులో తెలంగాణ బార్ కౌన్సిలర్ న్యాయవాదిగా శనివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. జీవిత ప్రస్థానం, ఇటికాల చిరంజీవి అడ్డగూడూరు మండలం కొండంపేట గ్రామంలో ఒక నిరుపేద వ్యవసాయ కుటుంబంలో 1987 మే 20 తేదీన జన్మించడం జరిగింది. తల్లిదండ్రులు ఇటికాల అంజమ్మ యాదయ్య 2002లో మోత్కూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ విద్య మోత్కూర్ లోనే పూర్తి చేశారు బి ఎ ఎల్ ఎల్ బి బషీర్బాగ్ హైదరాబాదులో పూర్తి చేశారు. చదువుతోపాటుగా సామాజిక ఉద్యమాలతో పాటు విద్యార్థి ఉద్యమకారుడుగా ఆనాటి తల్లి తెలంగాణ పార్టీలో తుంగతుర్తి అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. అక్కడి నాయకుడిగా వెలు తిరగలేదు. 2000 ఎనిమిది నుండి కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుని గా ఎదిగారు, దీనికి ఆ పార్టీ అతనికి 2012లో మోత్కూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించింది. ఆనాటి నుండి నేటి వరకు పార్టీ కోసం ఆహర్నిశలు కృషి చేస్తూనే ప్రతి కార్యకర్తకు సుపరిచితుడుగా ఎదిగారు తన చిరునవ్వుతోనే శత్రువులను సైతం స్నేహితులుగా చేసుకోవడం అతని గొప్పతనానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ 2020 లో రాష్ట్ర టీపీసీసీ నాయకునిగా ఎన్నుకోవడం జరిగింది. నేటికి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీలో ఉన్న చిన్న పెద్ద నాయకులను సైతం కల్పికపోతూ ఉదార సభవంతో దూసుకుపోతున్న నాయకుడు ఇటికాల చిరంజీవి.తుంగతుర్తి ప్రస్తుత శాసనసభ్యులు మందుల సామెల్ ఎన్నికల్లో కీలక భూమిక పోషించారు, అడ్డగూడూరు మండలంలోని నాయకులందరినీ ఏకతాటిపై తీసుకురావడంలో చెరుగని ముద్రను వేశారు ఇటికాల చిరంజీవి. టిపిసిసి రాష్ట్ర నాయకుడిగా ఉంటూనే తన చదువును కూడా పూర్తి చేశారు. శనివారం నాడు ప్రముఖ న్యాయస్థానం హైకోర్టులో బార్ కౌన్సిలర్ మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.




ఇటికాల చిరంజీవి హైకోర్టులో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు పలువురు రాష్ట్ర నాయకులు,మండల నాయకులు, శుభాకాంక్షలు తెలియజేశారు ఇది ఆయన వ్యక్తిగత జీవితంలో, రాజకీయ జీవితంలో ఒక గొప్ప మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఇటికాల చిరంజీవి ప్రజలకు సేవ చేయడం అనేది తన విద్యార్థి దశ నుంచే ప్రారంభించాడు తన కూతురు మెర్సీ జ్ఞాపకార్థం "మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్" ఏర్పాటు చేసి పేద ప్రజలను చదువుకు దూరమైన ఎంతో మంది విద్యార్థులకు ఆర్థికంగా భరోసాను కల్పించారు ఇటుకల చిరంజీవి. న్యాయవాదిగా తన సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం. రాజకీయ నాయకుడిగా ప్రజా సేవకుడుగా రాష్ట్ర బార్ కౌన్సిలర్ మెంబర్ గా, సామాజికవేత్తగా, మరెన్నో విజయాలను సాధించాలని కోరుకుంటునట్లు కుటుంబ సభ్యులు కొండం పేట గ్రామ ప్రజలు అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన శ్రేయోభిలాషులు తెలియజేశారు.

# చేసిన అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే మాజీ ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు

**-గత అవినీతి పై జ్యూడిషియల్ విచారణ జరపాలి**

**- మినీ రవీంద్ర భారతి వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసన**



**మిర్యాలగూడ,మే 03,( ప్రజాజ్యోతి ):**మిని రవీంద్ర భారతి పేరిట తాను చేసిన అవినీతి అక్రమాలు బయటపడకుండా మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు శనివారం పట్టణం లోనిమినీ రవీంద్రభారతిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం బి ఆర్ఎస్ పార్టీ కి చెందిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు తదితర నాయకులు వారు చేసినటువంటి అవినీతి పనులనుకప్పిపుచ్చుకోవటానికి మసి పూసి మారేడు కాయ చేయాలనే ఉద్దేశంతో వారు నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం జరిగిందన్నారు. మినీ రవీంద్ర భారతి పేరుని ఎలాంటి అనుమతులు లేకుండా వారి ఇష్టారాజ్యంగా కెసిఆర్ కళాభారతిగా నామకరణం చేయడం ఎంతవరకు సమంజసమో ప్రజలు గమనించాలన్నారు. ఈ మినీ రవీంద్ర భారతి 2006లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ జైపాల్ రెడ్డి తీసుకు వచ్చినటువంటి నిధులతో శంకుస్థాపన చేసుకుని దాని నిర్మాణ ప్రారంభం చేయడం జరిగిందని, ఆ తరువాత అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి 1.30 కోట్ల పండ్ ను తీసుకురావడం జరిగిందని, మిగిలిన మొత్తాన్ని టి ఎఫ్ యు ఐ డి సి నిధుల ద్వారా తీసుకువచ్చి దాదాపుగా 9 కోట్ల పైగా వ్యయంతో మినీ రవీంద్రభారతిని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. దీనిలో మొదటగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి వారు నష్టపోయే విధంగా ఈ బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు బిల్లు రాకుండా చేసి వారిని దివాలా తీయించి ఆపనులను భాస్కరరావు వారి బినామీలకు ఇప్పించి ఎస్టిమేట్లను పలుమార్లు మార్చి బిల్లులు ఎక్కువగా రాయించుకొని నాసిరకం పనులు చేసినటువంటి ఘనత మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు దేనని ఆరోపించారు. భాస్కర్ రావు నిన్న మాట్లాడుతూ సెంట్రల్ ఏసి చేయించానని చాలా గొప్పగా చెప్పుకు న్నారని,అది ఎంతటి అబద్దమో మొన్న జరిగినటువంటి ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమంలో కూలర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి తేట తెల్లం చేసిందన్నారు. భాస్కరరావు హయాంలో ఉన్నటువంటి డి ఈ సాయి లక్ష్మితో అన్ని దొంగ బిల్లులు రాయించుకుని అందులో అన్ని నాసిరకం వర్కులు చేసి వారి బిల్లులు పాస్ చేయించుకునేందుకు బతికి ఉన్నటువంటి అప్పటి సీఎం కేసీఆర్ పేరుని పెట్టి బిల్లులు పాస్ చేయించుకోవాలని దుర్దేశంతో కేసీఆర్ కళాభారతిగా పేరు పెట్టారని అధికారికంగా దానికి ఎలాంటి ఆనవాళ్లు లేవని అది కేవలం మినీ రవీంద్ర భారతి గానే పిలవబడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు క్యాంప్ ఆఫీస్ ఆయన కట్టించిందని అందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఉండవద్దని అవాకులు చివాకులు మాట్లాడారని అయితే క్యాంప్ ఆఫీస్ అనేది కేసీఆర్ అబ్బ సొత్తు గానీ,భాస్కరరావు అబ్బ సొత్తు గానీ కాదని అది తెలంగాణ ప్రజల ఆస్తి అని ఎమ్మెల్యేగా ఎవరు ఉంటే వారు అందులో ఉండే అధికారం ఉందని ఆ మాత్రం ఇంకిత జ్ఞానం కూడా లేని భాస్కరరావు మిర్యాలగూడ పేరు కూడా మార్చుతానని అడ్డగోలుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. ఆంధ్ర ప్రాంతం లోని నాదెండ్ల నుండి వచ్చి ఇక్కడ జానా రెడ్డి సూట్ కేసులు మోస్తూ అక్కడి మాటలు ఇక్కడ ఇక్కడి మాటలు అక్కడ చేరవేస్తూ అందరి వాడైనా ప్రియతమ నేత జానారెడ్డి ని మోసం చేసి మాయమా టలు చెప్పి ఎమ్మెల్యే అయి గెలిపించిన పార్టీని నమ్మి సీటు ఇచ్చిన పెద్దలు జానా రెడ్డి ని మోసం చేసిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉంటే,మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు బోట్ క్లబ్ లో ఉండే విషయం మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. తమ నాయకుడు ఎంపీ రఘు వీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలోజ రుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ బిఆర్ఎస్ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మరొకసారి ఇలా మాట్లాడితే ఈ ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. బతికున్న కేసీఆర్ పేరు పెట్టి ఆయన కూడా టిఆర్ఎస్ నాయకులు క్షోభ పెడుతున్నారని ఆరోపించారు. మినీ కళాభారతికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు, గద్దర్ పేరు గానీ పెట్టాలన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే జరిపిన అక్రమాలపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, జడ్పిటిసి నాగు నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్,పాతూరు ప్రసాద్ బండి యాదగిరి రెడ్డి రుణాల్ రెడ్డి రవి నాయక్ కొమ్మన నాగలక్ష్మి పందిరి అనిత ఆలగడప గిరిధర్ జావీద్ మూవీస్ యాదగిరి గుంజ శ్రీను చల్లా వెంకన్న గంధం క్రికెటర్ జానీ మల్లాల అమృత రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు జిల్లా మైనార్టీ అధ్యక్షుడుసలీం జిల్లా ఎన్ఎస్ఈ అధ్యక్షుడు ఆరిఫ్ పగడాలనాగిరెడ్డి రమేష్ నాయక్ బంటు లక్ష్మీనారాయణ మేకల శ్రీనివాస్ బాసాని గిరి గోదాల జానకి రామ్ రెడ్డి గొట్టిముక్కల లక్ష్మణ్ అబ్దుల్లా బెజ్జం నాగరాజు బూడిద సైదులు విష్ణు ఉబ్బపెల్లి కాశయ్య బంటు వీటి బంటు శీను గోవర్ధన చారి చక్రి ఔటా శీను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్ వెంకటకృష్ణ పట్టణ అధ్యక్షుడు ఫర్వేజ్ ఖాన్ సోషల్ మీడియా కన్వీనర్ శరత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# బోనస్ కొట్టేసేందుకు కొందరు దళారుల ఎత్తుగడ

**- చిత్తు చేసిన పోలీసులు**

**- ఆంధ్ర నుండి వచ్చిన ఏడు ధాన్యం లారీల పట్టివేత**

**- దళారులను నమ్మి మోసపోవద్దు**

**- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, మే 03,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బోనస్ను కొట్టేసేందుకు కొంతమంది దళారులు వేసిన అక్రమ ఎత్తుగడను మిర్యాలగూడ పోలీసులు చిత్తు చేశారు.బోనస్ కోసం ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న 7ధాన్యం లారీలను నల్గొండ జిల్లా వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసులుపట్టుకున్నారు. శనివారం పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు అక్రమ తంతు వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడకు చెందిన కొందరు దళారులు ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమంగా ఏడు లారీలలో తరలిస్తున్న సుమారు 2,200 ధాన్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లపై క్వింటాల్?కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తుండడంతో ఏపీకి చెందిన దళారులు దందాకు తెర లేపారన్నా రు.ఆ రాష్ట్రంలో తక్కువ రేటుకు సన్నవడ్లు కొని అడ్డదారిలో లారీలను బార్డర్? దాటించి, ఇక్కడి ఐకేపీ సెంటర్లలో విక్రయిస్తున్నా రనితెలిపారు.అక్రమాలను ముందే ఊహించిన ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్ర సరిహద్దులైన వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద ఇంటిగ్రేట్ చెక్ పోస్టు ఏర్పాటుచేశామన్నారు.ఈ క్రమంలోనే ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఏడు ధాన్యం లారీలను సీజ్ చేశామన్నా రు. ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న పలువురు దళారుల పైన చీటింగ్ కేసును నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.ఇతర రాష్ట్రాల ధాన్యం తెలంగాణలోకి అనుమతి లేదన్నారు.రైతులు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దనితెలిపారు.ధాన్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామంటూ డిఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పీఎన్ డి ప్రసాద్, టూ టౌన్ సిఐ సోమ లక్ష్మి నరసయ్య,ఎస్సైలు లక్ష్మయ్య, సతీష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు...

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి...**



**మోతె మే 3(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.శనివారం మోతే మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి ఎక్కడ కూడా చెప్పిన మాట ప్రకారం ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు.గతంలో ప్రజా పాలన గ్రామసభలలో అర్హుల జాబితా చాంతాడంత ప్రకటించి ఇండ్లు ఇచ్చే నాటికి గ్రామానికి కేవలం 10 నుండి 20 మంది వరకు మాత్రమే ఇల్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని ప్రకటించి నేడు అనర్హులకు కూడా ఇండ్ల లిస్టులో పేర్లు ఎంపిక అవుతున్నాయని అన్నారు.ఒంటరి మహిళలకు, నిరపేదలకు ఇండ్ల ఎంపికలు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి నేడు వారిని విస్మరించాం`ని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న వారికి అర్హతతో సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు.నిరుపేదలైన ప్రజలకు ఇల్లు రాలేదని అడిగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాదు కదా అందుకే రావడం లేదని అంటున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చెప్పిందే విధంగా ఇష్టానుసారం గా వ్యవహరిస్తూ అనర్హులను ఎంపిక చేస్తున్నారని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. గతంలో గృహలక్ష్మి పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో చెలగాటమాడుతూ తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలు రాజకీయ జోక్యాన్ని నివారించాల ని డిమాండ్ చేశారు రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు లేని ఎడల ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహారావు మండల నాయకులు దోసపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, ఎడమ పద్మ,ఉదయం, లీల సుందరి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు,గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ కళాజాత



**గరిడేపల్లి,మే 03(ప్రజా జ్యోతి):** ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి %ూ×% సలిగంటి నరేష్ ,%ూ×% సురేష్ రెడ్డి మండల కేంద్రంలోనీ వెలిదండ గ్రామంలో సైబర్ నేరాలపైన,అన్ లైన్ బెట్టింగ్, గంజాయి,డ్రగ్స్ మత్తుమందులపై,రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా పిఎస్సై సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండాలని పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఎస్పీ ఏర్పాటు చేశారన్నారు.రోడ్డు ప్రమాదాలు,డయల్ 100, బాల్య వివాహాలు,సిసి కెమేరాలు,గుట్క,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని,మూఢ నమ్మకాలు నమ్మొద్దని,తల్లి తండ్రులను మంచిగా చూసుకోవాలని,తదితర అంశాలపై పాటలు ,సైబర్ క్రైమ్స్ కళాబృందం ద్వారా ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రజల రక్షణ భద్రత కోసమే పోలీస్ ఉందని, సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డులో ఒకసారి నమోదు అయితే పేరు ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు.ఏదో ఒకసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు కోసం విదేశాలకు వెళ్లే సమయంలో పాస్పోర్ట్,వీసా పొందే విషయంలో పోలీస్ అనుమతి ఇవ్వబడుదన్నారు. మహిళల ను పిల్లలను వేధిస్తే షీ టీం నెం. 8712686056 కి ఫిర్యాదు చేయాలన్నారు. పిడిఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయవద్దని,శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న కాలంలో మూఢనమ్మకాలు నమ్మ వద్దన్నారు.ఈ కార్యక్రవ ుంలో కోదాడ షీటీం %ూ×% కృష్ణమూర్తి,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నర్సయ్య, షీటీం మహిళ హెడ్ కానిస్టేబుల్ కవిత,సాయి జ్యోతి, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్ల య్య,గోపయ్య, చారి,గురులింగం,నాగార్జున, కృష్ణ,గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.